క్లుప్తంగా

నెహ్రూకి ఘన నివాళి

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకుడు రవి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిని గెలిపించండి

మోకు కనకారెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని జనగామ సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిముచ్చాల, గౌరయపల్లి, కొమురవెల్లి, రాంసాగర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో సుత్తి–కొడవలి–నక్షత్రం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి, శశిధర్, అయినాపూర్ సర్పంచ్ రమణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర నిధులు

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగొని సురేష్‌గౌడ్, బీజేవైఎం కార్యదర్శి మనోజ్‌కుమార్‌పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కోహెడ(హుస్నాబాద్): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్విక్ కంపెనీ సౌజన్యంతో కోహెడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్స్‌బుక్స్, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలుస సుభాశ్ హైస్కూల్‌లో కేక్‌కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతుగా..

చిన్నకోడూరు(సిద్దిపేట): తమ ఓట్లన్నీ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకే వేస్తామని మండల పరిధిలోని అల్లీపూర్‌లో ముదిరాజ్ సంఘం, అంబేడ్కర్ సంఘం, శాలివాహన సంఘం, కిష్టాపూర్‌లో వడ్డెర సంఘం సభ్యులు మంగళవారం ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. మంత్రి కృషి వల్లే సిద్దిపేట నియోకజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

ఆశీర్వదిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా



బచ్చన్నపేట: నాగిరెడ్డిపల్లిలో ఓట్లు అడుగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



బచ్చన్నపేట: పల్లాకు మంగళహారతి పడుతున్న మహిళ

- సీఎం కుటుంబంలో నేనొక్కరిని
- రుణమాఫీ, వడగళ్ల సాయం రాకుండా ఉత్తమ్ కుమార్‌రెడ్డి అడ్డుకున్నారు
- ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా

బచ్చన్నపేట/జనగామ: సీఎం కుటుంబంలో నేనొక్కరిని.. జనగామ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలోని పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, నక్కవానిగూడెం, నారాయణపురం గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఊరూరా పల్లాకు ఒగ్గుడోలు చప్పుళ్లు, బతుకమ్మ ఆటలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు గ్రామాల్లోని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత వాసిగా, నియోజకవర్గంలోని 131 గ్రామాల స్థితిగతులను అర్థం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తున్నారని, వాటిని రికార్డు చేసుకుని, ఎమ్మెల్యేగా గెలిపించగానే మొదటగా తన సొంత నిధులతో పూర్తి చేయిస్తానని తెలిపారు. ప్రజలు పని చేస్తారనే నమ్మకం ఉన్న నాయకుడికే సమస్యలు చెప్పుకుంటారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన కుటుంబ సభ్యుడు, ఆశీర్వదించండి, అన్ని రకాలుగా అండగా నిలుస్తామని జనగామ సభలో స్వయంగా కేసీఆర్ చెప్పిన మాటలు ఊరూరా ప్రజలకు తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతురుణ మాఫీ, వడగళ్ల పంట నష్టపరిహారం ఇచ్చేందుకు సిద్ధమైన తరుణంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఆపించారన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో ఆ నగదును జమ చేస్తామన్నారు. బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడానికి సీఎం కేసీఆర్ దూతగా తనను పంపించారని, నిత్యం ఇక్కడే అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని తెలిపారు.



చేర్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూపారాణి



జనగామ: 22వ వార్డులోని ఆలయంలో పూజ చేస్తున్న పల్లా సతీమణి నీలిమ తదితరులు

బీఆర్‌ఎస్‌లో చేరికలు

బచ్చన్నపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సందీప్ ఆధ్వర్యంలో పలువురు యూత్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పల్లా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఆయా గ్రామాల్లో సైతం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జనగామ పట్టణంలో..

జనగామ పట్టణంలోని 22వ వార్డులో పల్లా సతీమణి నీలిమ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటా ప్రచారం చేశారు. ఆమెకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల తరహా హైదరాబాద్‌తో పోటీ పడేవిధంగా జనగామ అభివృద్ధి చెందాలంటే పల్లా కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 21వ వార్డులో కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మామిడాల రాజు, ఉల్లెంగుల సందీప్, మంగ రామకృష్ణ, చిర్ర బీరయ్య, బాల్దె వెంకటేశం, సిద్దులు, చిన్నం రాజు. రాజబోయిన శ్రీశైలం ఇంటింటా ప్రచారం చేపట్టారు.

పల్లా గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

మద్దూరు(హుస్నాబాద్): జనగామ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారం, వల్లంపట్ల, రేబర్తి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ ఊట్ల రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, సూర్ణ ఐలయ్య, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లాకు మద్దతుగా ప్రచారం

కొమురవెల్లి(సిద్దిపేట): జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలో నాయకుడు సార్ల కిష్టయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులు, కొండ శ్రీధర్, లింగం, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లాను గెలిపించాలి

చేర్యాల(సిద్దిపేట): ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిపాల్‌రెడ్డి, రాజేష్ లక్ష్మణ్, ఐలయ్య, కనకయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో..

మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి పాల్గొన్నారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే 5వ వార్డులో కౌన్సిలర్ అడెపు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీధర్‌రెడ్డి, తిరుపతి, సాయికిరణ్, రాజు, సుభాష్, మహేష్, నర్సింహ, నందిని, వినయ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రిన్సిపాల్ నల్లా రాంచంద్రారెడ్డి

హుస్నాబాద్: విద్యార్థినులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో స్వయం పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు స్వయం పరిపాలనలో నేర్చుకున్న అంశాలు ఎప్పటికీ మరిచిపోరన్నారు.

దుబ్బాక: పట్టణంలోని సరస్వతీ గ్లోబల్ పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి హెచ్‌ఎం రమేష్ బహుమతులు అందజేశారు.



స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థినులు

హుస్నాబాద్‌రూరల్: విద్యతోనే బాలలు ప్రయోజకులవుతారని ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోతారం(ఎస్) ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

పేదల పక్షపాతి కేసీఆర్

జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్

కొండపాక(గజ్వేల్): పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ పేర్కొన్నారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి, దర్గా గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆచరణకు సాధ్యం కానీ హామీలిస్తూ ఓట్లు దండుకునేలా చూస్తున్నారన్నారు.

తొగుట(దుబ్బాక): బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి, ఘనపురం, తొగుట, కాన్గల్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందుతున్నాయని ఓటర్లకు వివరించారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

సిద్దిపేటకమాన్: సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి హరీశ్‌రావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఆయనకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్, బీజేపీలవి మోసపూరిత హామీలు

జగదేవ్‌పూర్ (గజ్వేల్): కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసపూరిత హామీలతో ప్రజలను పక్కదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి రాధాకృష్ణ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని సంగంరెడ్డి పల్లి, తిగుల్ నర్సాపూర్, చాట్లపల్లి,



అంకిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్

వట్టిపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు.

అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

బెజ్జంకి(సిద్దిపేట): మానకొండూర్‌లో చేసిన అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ఫాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు. బెజ్జంకిలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు.

లక్ష మెజార్టీయే లక్ష్యం

మర్కూక్ (గజ్వేల్): బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాములపర్తి ఎస్సీ కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

కొండపాక(గజ్వేల్): పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మాత్‌పల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీజేపీలో పలువురి చేరిక

గజ్వేల్: పట్టణంలో మహాత్మా జ్యోతిరావుపూలే హమాలీ సంఘం సభ్యులు మంగళవారం బీజేపీలో చేరారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాస్ చంద్రబోస్, బీజేపీ నాయకులు రామచంద్రాచారి, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



జక్కాపూర్ ఉన్నత పాఠశాలలో బహుమతులు పొందిన విద్యార్థులు



చేర్యాలలో జాతీయ నాయకులు వేషధారణలో అంగన్‌వాడీ చిన్నారులు

సిద్దిపేటరూరల్: బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జక్కాపూర్ ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 మంది బాల కథకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిద్దిపేట శివారులోని కేంద్రీయ విద్యాలయలో నిర్వహించిన బాలల దినోత్సవంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 2వ తరగతి విద్యార్థిని హన్విక కళ్లకు గంతలు కట్టుకుని రంగులు చెప్పి అబ్బురపరిచింది.

చిన్నకోడూరు(సిద్దిపేట): బాలల దినోత్సవాన్ని మండలంలో రామంచ, చిన్నకోడూరు, పెద్దకోడూరు, సికింద్లాపూర్ పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని 11వ అంగన్‌వాడీ కేంద్రంలో, మండల పరిధిలోని వేచరేణి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు.

సిద్దిపేట(ప్రశాంత్‌నగర్): జిల్లా కేంద్రంలోని అంబిటస్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయభాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ టెక్నో స్కూల్‌లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు.

గెలుపొందగానే మన నీళ్లు మనకే



జనగామ: మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



జనగామ: ప్రెస్టన్ మైదానంలో రేవంత్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కొమ్మూరి

- కాళేశ్వరం నీళ్లు సుక్క రావడం లేదు
- కేసీఆర్ నోటివెంట పచ్చి అబద్ధాలు
- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
- నేడు జనగామకు రేవంత్‌రెడ్డి

జనగామ: జనగామ–చేర్యాల నీటిని సిద్దిపేట జిల్లా కొండపాక, సిద్దిపేటకు దొంగిలించుకు పోతున్నారు.. తాను ఎమ్మెల్యేగా గెలుపొందగానే, కాల్వలను మూసి వేయించి మన నీటిని మనకే అందించేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో తాను చేర్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత, ఈ ప్రాంతంలో రిజర్వాయర్లను నిర్మించే విధంగా కష్టపడి, సుమారు 80వేల ఎకరాలకు గోదావరి జలాలను అందించామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, తాము చేసినట్టుగా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కనీసం పిల్ల కాల్వల్లో కూరుకుపోయిన పూడిక తీయలేక పోయారని చెప్పారు. కాళేశ్వరం, మల్లన్న సాగర్ నుంచి మన ప్రాంతానికి సాగునీరు వస్తుందని సీఎం కేసీఆర్ అబద్ధాలు మాట్లాడడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. రూ.లక్ష కోట్లతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమ సంపాదన కేసీఆర్, మెఘా కృష్ణారెడ్డి ఇంట్లోకి వెళ్లాయని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సోనియమ్మ చలవతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే, కేసీఆర్ భూకబ్జాలు, మైనింగ్, ఇసుక, గనుల దందాలకు పాల్పడుతూ, ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలను నిండా ముంచారని ఆరోపించారు. రెండు సార్లు మాయమాటలతో ఓట్లు వేయించుకున్న కేసీఆర్‌కు మూడో సారి ప్రజలు భారీ షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్, మెడికల్ కళాశాల నిర్మాణం ఇలా ఎన్నో సమస్యలను కాగితాలకు పరిమితం చేసి, ఓట్లు రాగానే మళ్లీ అధికారంలోకి వస్తే చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రస్తుత బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి ఏం చేశాడని ఓట్లు అడుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న ఆయన, ఒక్కరికైనా ఉద్యోగం ఇప్పించాడా అని అన్నారు. ఒక్కరికి రెండు పదవులు బీఆర్‌ఎస్‌లోనే సాధ్యమన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విద్యాసంస్థల కోసం సొంత ఖర్చులు భరించి 12 ఎకరాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తన హయాంలో ప్రజలకు సేవ చేయడం తప్ప, అవినీతి, ఆరోపణలు ఉండవన్నారు. నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం భూములను కాపాడుకుంటూ వస్తే, సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత అమ్ముకుంటూ వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను అమలు చేస్తామని, చేతి గుర్తుకు ఓటు వేసి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, ఉద్యోగులకు ఒకటో తారీఖునే వేతనాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వేమల్ల సత్యనారా యణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వంగా ల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్ యాదవ్, బుచ్చిరెడ్డి, నర్సింగరావు తదితరులు ఉన్నారు.



జనగామ: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కొమ్మూరి కోడలు దివ్య



కొమురవెల్లిలో ప్రచారం చేస్తున్న అరుణ

జనగామలో గడప గడపకు ప్రచారం..

జనగామ పట్టణం 11, 12, 22, 24వ వార్డు ఏరియాలో యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, ఆయన సతీమణి దివ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం తదితరుల ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపునకు ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు జాయ మల్లేశం, బూడిద చిన్నగౌడ్, సోమయ్య, శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం ఉన్నారు. రేవంత్‌రెడ్డి సభకు ఆహ్వానిస్తూ 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాధవ్ ఆధ్వర్యంలో బడికె ఇందిర, వంగాల కల్యాణి, సుంకరి నిర్మల, ముని బేగం, సుజాత తదితరులు ప్రచారం చేశారు.

నేడు రేవంత్‌రెడ్డి రాక..

ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు (బుధవారం) టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జిల్లా కేంద్రానికి రాబోతున్నరని కొమ్మూరి తెలిపారు. హనుమకొండ రోడ్డు ప్రెస్టన్ మైదానంలో జరిగే సభకు మధ్యాహ్నం 2 గంటలకు రేవంత్ చేరుకుంటారన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి లక్ష మంది సొంత ఖర్చులు భరించి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అంతకు ముందు రేవంత్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సతీమణి అరుణ మండల నాయకులతో కలసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, కనకరాజు, గ్రామ అధ్యక్షుడు పోతుగంటి రవి, గొల్లపల్లి శ్రీనివాస్, ఎక్కల దేవి శ్రీనివాస్, స్వాముల పల్లి శ్రీనివాస్, రమేష్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో, అలాగే గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **దొరల పాలనకు స్వస్తి పలకాలి**

కొండపాక(గజ్వేల్): దొరల పాలనకు స్వస్తి పలకాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రణవీరెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్ గ్రామంలో పార్టీ గ్రామాధ్యక్షుడు గోపితో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహాచారి, నాయకులు పాల్గొన్నారు.

చిలాపూర్‌పల్లెలో..

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని చిలాపూర్‌పల్లెలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణకు మద్దతుగా ఆపార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

◆ **మధుమేహంపై అవగాహన ఉండాలి**

గజ్వేల్‌రూరల్: మధుమేహంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి డయాబెటీస్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి పరమేశ్వరచారి, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ అధ్యక్షుడు నేతి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): వరల్డ్ డయాబెటీస్ డే పురస్కరించుకుని బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ(డయాబిటీస్) రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సుధాకర్ రెడ్డి, కొండ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు భరత్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

◆ **వందశాతం పన్నులు వసూలు చేయాలి**

హుస్నాబాద్‌రూరల్: గ్రామ పంచాయతీల్లో వందశాతం పన్నులు వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని డీఎల్పీఓ భద్రయ్య అన్నారు. మంగళవారం పోతారం(ఎస్) గ్రామ పంచాయతీ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో ఇంటి పన్నులు వసూలు చేస్తేనే పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు.

◆ **బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం**

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణలో అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ జనగామ అభ్యర్థి ఆరుట్ల దశమంతారెడ్డి అన్నారు. మంగళవారం టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు కురారం బాల్‌నర్సయ్యతో పాటు మండల పరిధిలోని కడవేర్గు, పెద్ద రాజుపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఆయన అనుచరులు బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ **ఒకసారి అవకాశం ఇవ్వండి**

సిద్దిపేటజోన్: ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం ఇందిరా నగర్, ఎన్జీఓస్ కాలనీ, కాళ్లకుంట కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో పేదలకు న్యాయం జరగలేదని విమర్శించారు.

◆ **కాంగ్రెస్ ఆరోపణలు అవాస్తవం**

సిద్దిపేటజోన్: చిల్డ్రన్ పార్క్ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ నేతల తీరును ఖండించారు. సిద్దిపేట చిల్డ్రన్ పార్క్ కబ్జాకు గురైనట్లు ఇందులో బీఆర్‌ఎస్ నేతలు, మున్సిపల్ చైర్మన్, తన హస్తముందని కొందరు కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పార్క్ విషయంలో ఎవరు అక్రమాలకు పాల్పడినా వారి వెనుక ఎంతటి వారున్న ఉపేక్షించేది లేదని, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

◆ **బీఆర్‌టీయూకు రాజీనామా**

గజ్వేల్: బీఆర్‌ఎస్ అనుబంధ సంస్థ భారత రాష్ట్ర కార్మిక యూనియన్(బీఆర్‌టీయూ)కి గజ్వేల్ నియోజకవర్గ శాఖ అధ్యక్షుడు చిప్పల యాదగిరి మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. పార్టీలో కార్మిక నాయకులకు గుర్తింపు లేనందు వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తనతోపాటు మండల బాధ్యులు, ముఖ్య నాయకులు సైతం రాజీనామాలు చేశారని చెప్పారు. తమ భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామన్నారు.

◆ **దీక్షల విరమణ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): తిగుల్ గ్రామాన్ని నూతన మండలంగా చేయాలని 471 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. మంగళవారం గజ్వేల్ ఏసీపీ రమేశ్ గ్రామానికి చేరుకొని సర్పంచ్ భానుప్రకాష్, మండల సాధన సమితి సభ్యులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా దీక్షలకు అనుమతులు లేవన్నారు. దీంతో సభ్యులు దీక్షలు విరమించారు.

◆ **కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిద్దాం**

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ ఉద్యమకారులను గుర్తించని వారికి కాకుండా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిద్దామని ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కనకం కుమార స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం బెజ్జంకిలో పర్యటించారు. రాష్ట్ర సాధన కోసం ఆందోళనలు చేసి నష్టపోయిన వారిని గుర్తించడంలేదని విమర్శించారు.